దేశ వ్యాప్తంగా కోట్లల్లో డబ్బు కొల్లగొట్టిన సైబర్ నేరస్థుల జంట అరెస్టు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

భారీ వర్షాలు. 20లక్షల ఎకరాల్లో పంట నష్టం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 248 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- మంగళవారం 03 సెప్టెంబర్ 2024



# వర్షాలు, వరదలతో
# 5వేల కోట్ల నష్టం

## భారీ వర్షాలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సూర్యాపేట/ఖమ్మం,సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్): –** తెలంగాణలో భారీ వర్షాలు, వరదల కారణంగా 5వేల కోట్ల నష్టం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.ప్రకృతి విపత్తుగా గుర్తించి కేంద్రం తక్షణమే 2వేల కోట్లు రాష్ట్రానికి కేటాయించాలని కోరారు సీఎం.జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మోదీని ఆహ్వానించామని సీఎం చెప్పారు. ఖమ్మం జిల్లాలో పర్యటనకు ముందు ఆయన తెలంగాణలో పోటెత్తిన వరదలు, సహాయక చర్యలపై సూర్యాపేటలో అధికారులతో సమీక్ష జరిపారు.వర్ష ప్రభావిత జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట కలెక్టర్లకు తక్షణ సాయం కోసం 5కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు సీఎం . .వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల పరిహారం ఇస్తామని ప్రకటించారు.చనిపోయిన పాడి గేదెలు ఒక్కో దానికి ఇచ్చే ఆర్థిక సాయాన్ని 30 వేల నుంచి 50 వేల రూపాయలకు పెంచాలని, అలాగే మరణించిన మేకలు, గొర్రెలకు ఒక్కోదానికి ఇచ్చే 3 వేల సాయం 5 వేల రూపాయలకు పెంచాలని చెప్పారు. వర్షాలు, వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పంట పరిహారం అందించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని సీఎం భరోసా ఇచ్చారు.భారీ వర్ష సూచన ఉన్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. కలెక్టర్లు కాల్ సెంటర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వ్యవస్థను సన్నద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. భారీ వర్షాల సమయంలో అత్యవసర సేవల కోసం రాష్ట్రంలో 8 పోలీసు బెటాలియన్లను ఎన్డీఆర్ఎఫ్ తరహాలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు జరిగిన నష్టంపై అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. మంత్రులు, ప్రజాప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచాం.. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు సీఎం.



# అప్పట్లో భాజపాను
# ఎగతాళి చేశారు: మోదీ

**దిల్లీ,సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం విషయంలో విపక్షాలపై ప్రధాని మోదీ మరోసారి విమర్శలు గుప్పించారు. అంతర్గత ప్రజాస్వామ్యం లేకుంటే ఏం జరుగుతుందో కొన్ని పార్టీలను చూస్తే తెలుస్తుందన్నారు.భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన.. వినూత్నంగా ఆలోచించి సరిహద్దు గ్రామాలను కాషాయ పార్టీకి కోటలుగా మార్చాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.లోక్‌సభలో ఇద్దరు ఎంపీల నుంచి మొదలైన భాజపా ప్రస్థానాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. భాజపా, అంతకుముందున్న జనసంఘ్‌ను ప్రత్యర్థులు ఎగతాళి చేశారని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న భాజపా.. దేశ రాజకీయ సంస్కృతిని మార్చేందుకు చాలా కృషి చేసిందన్నారు. దేశమే తొలి ప్రాధాన్యం, ప్రజల సంక్షేమం వంటి సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటంతోనే పార్టీ ఈ స్థాయికి చేరుకోగలిగిందని తెలిపారు.పదేళ్ల క్రితం దేశంలో చోటుచేసుకున్న కుంభకోణాల గురించి ప్రస్తుత తరానికి అవగాహన లేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అందుకే 18-25ఏళ్ల యువత లక్ష్యంగా పార్టీ సభ్యత్వం నమోదు చేయించాలన్నారు. కేవలం సభ్యత్వాన్ని పెంచుకోవడం కోసమే ఈ కార్యక్రమం కాదని, పార్టీ సిద్ధాంతాలతో అనేక మందికి చేరువ కావడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. దిల్లీలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్ తదితరులు హాజరయ్యారు. తొలి సభ్యత్వ రశీదును ప్రధాని మోదీకి అందజేసినట్లు జేపీ నడ్డా వెల్లడించారు.

# వరద పరిస్థితి
# కలచివేస్తోంది..

## - తెలుగు రాష్ట్రాలకు వెంకయ్యనాయుడు విరాళం



**హైదరాబాద్,సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో వరద పరిస్థితులు తనను తీవ్రంగా కలచివేశాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి ఇక్కడి పరిస్థితులను వివరించినట్లు తెలిపారు.తెలుగు రాష్ట్రాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలతో ఇప్పటికే మాట్లాడినట్లు ప్రధాని తనతో అన్నారని, సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు తెలిపారు. ఏపీ, తెలంగాణ సీఎంల సహాయ నిధికి చెరో రూ.5లక్షల చొప్పున విరాళాన్ని ప్రకటించారు. తన కుమారుడు, కుమార్తె విడివిడిగా చెరో రూ.2.5లక్షల చొప్పున అందజేశారని ఆయన వెల్లడించారు.



# జెసిబి ఎక్కి వరద ప్రాంతాలలో
# చంద్రబాబు పర్యటన..

**విజయవాడ,సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):**

ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో జేసీబీ ఎక్కి నేడు పర్యటించారు. కృష్ణలంక, పటమట, యనమలకుదురు, భవానీపురం, రామలింగేశ్వరనగర్, జక్కంపూడిలో ఇతర వాహనాలు వెళ్లలేని పరిస్థితిలో చంద్రబాబు జేసీబీ సాయంతో పర్యటించి బాధితులను పరామర్శించారు.నేరుగా బాధితుల వద్దకు వెళ్లి వారి కష్టనష్టాలు తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, కొన్ని గంటల్లో పరిస్థితిని చక్కదిద్దుతానని హామీ ఇచ్చారు. ఓ వైపు పరామర్శలు, మరోవైపు సహాయక చర్యలను చంద్రబాబు సమాంతరంగా పర్యవేక్షిస్తూ ముందుకు సాగారు. అక్కడిక్కడే అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.

# రూ. 25 లక్షల పరిహారం
# ఇవ్వాల్సిందే

- చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి ఇండ్లు కోల్పోయి, డ్యామేజ్ అయిన వారికి రూ. 5 లక్షలు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కేటీఆర్



**హైదరాబాద్,సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేవలం రూ. 5 లక్షలు నష్టపరిహారం ప్రకటించడం అన్యాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డినే వరదల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ. 25 లక్షలు పరిహారం అందిస్తామని చెప్పారు. ఇప్పుడు అధికారంలో ఉన్నారు. మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని రూ. 25 లక్షలు పరిహారం ప్రకటించండి. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాల్సిన అవసరం ఉంది. వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు కూడా ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే అంతకన్నా మోసం మరొకటి ఉండదు, ముఖ్యమంత్రి గారు అని కేటీఆర్ పేర్కొన్నారు.**బాధితులకు 5 లక్షల సాయం..** అదే విధంగా, వరదల కారణంగా ఇళ్లు కోల్పోయిన, డ్యామేజ్ అయిన వారికి రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు సాయం చేస్తామని చెప్పారు. ఆ హామీని కూడా నెరవేర్చండి. ప్రభుత్వం అసమర్థత, చేతగానితనం, ముందస్తు ప్రణాళిక లేకపోవడం కారణంగానే ప్రాణనష్టం జరిగింది. ఇకనైనా ప్రజల ప్రాణాలు రక్షించేందుకు చర్యలు చేపట్టి వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు భరోసా కల్పించండి అని కేటీఆర్ సూచించారు.

# జాతీయ విపత్తుగా
# పరిగణించండి..

## • మోడీకి సీఎం లేఖ

**హైదరాబాద్,సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, వరదలను జాతీయ విపత్తుగా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు.వర్షాలతో రాష్ట్రం తీవ్రంగా ప్రభావితమైందని, తక్షణమే కేంద్రం సాయం అందించాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. వరద నష్టంపై కేంద్రానికి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు.



# రేవంత్‌కు సుప్రీం నోటీసులు

## ● రెండు వారాలే గడువు

**హైదరాబాద్,సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ సోషల్ మీడియా పోస్టులపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాంగ్రెస్ ప్రశ్నిస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందించింది. కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిన సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా పోస్టులపై సుప్రీంకోర్టు వివరణ అడిగింది. కవిత బెయిల్ అంశంపై సోషల్ మీడియా పోస్టులను సీరియస్‌గా తీసుకుంది.కవితకు బెయిల్ వచ్చిందా? ఇచ్చారా? అంటూ తెలంగాణ కాంగ్రెస్ పోస్ట్ చేసింది. కమలంతో స్నేహం.. కవితక్కకు మోక్షం అంటూ పేర్కొంది. తెలంగాణ కాంగ్రెస్ పోస్టులపై వివరణ ఇవ్వాలంటూ పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు రెండు వారాల గడువును ఇచ్చింది.



# దేశ వ్యాప్తంగా కోట్లల్లో డబ్బు కొల్లగొట్టిన సైబర్ నేరస్థుల జంట అరెస్టు

**● వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందిస్తామని మోసానికి పాల్పడుతూ అన్‌లైన్‌లో దేశ వ్యాప్తంగా ప్రజల నుండి కోట్ల రూపాయలను కొల్లగొట్టిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఒక మహిళతో సహా ఇద్దరు సైబర్ నేరగాళ్ళను సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో పని చేస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ విభాగం పోలీసులు సొమవారం అరెస్టు చేసారు. వీరి నుండి పోలీసులు చెక్కు బుక్కులు, క్రెడిట్, డెబిట్ కార్డులు, పెన్ డ్రైవ్‌లను, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రం తాంబరం పట్టణానికి చెందిన జసిల్ (38), ప్రీతి (32) ఈ ఇద్దరు సైబర్ నిందితులు గత కొద్ది కాలంగా పెట్టిన పెట్టుబడికి ఎక్కువ డబ్బులు తిరిగి వస్తాయని తప్పుడు ప్రచారంతో గొల్డ్‌మ్యాన్ సచ్, యాం బ్రాండింగ్స్ అనే తప్పుడు వెబ్‌సైట్లలో ప్రజలతో భారీ మొత్తంలో డబ్బు పెట్టుబడి పెట్టించి, ఇలాంటి పెట్టుబడుల కోసం నిందితులు రెండు ప్రవైయిట్ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి ఈ ఖాతాల్లో జమయిన డబ్బును విత్ డ్రా చేసి ఈ సైబర్ జంట జల్సాలకు పాల్పడుతూ ప్రజలను



మోసం చేసేవారు. ఇదే రీతిలో హనుమకొండకు చెందిన ఒక వ్యక్తి ఈ సైబర్ నేరగాళ్ళ తప్పుడు ప్రచారాన్ని నమ్మి వీరూ సూచించిన నకిలీ వెబ్ సైట్లలో సూమారు 28 లక్షల రూపాయలను పెట్టుబడి పెట్టి మోసపోయినట్లుగా గుర్తించాడు. దీనితో వరంగల్ సైబర్ క్రైమ్ విభాగం పోలీసులను అశ్రయించడంతో పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు సైబర్ క్రైం ఏసిపి విజయ్‌కుమార్ అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులు టెక్నాలజీ అధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు నిన్నటి రోజున ఈకిలాడీ జంటను చెన్నైయ్‌లోని సలయూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేసి స్థానిక జిల్లాలో కోర్టుల చెన్నైయ్‌లోని అనంతరం సైబర్ విభాగం పోలీసులు నిందితులను ఈ రోజు ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు తీసుకవచ్చారు. అరెస్టు చేసిన నిందితులను పోలీసులు విచారించగా నిందితులు వరంగల్ కమిషనరెట్ పరిధిలో రెండు సైబర్ నేరాలకు పాల్పడినట్లుగా అంగీకరించడంతో పాటు, దేశ వ్యాప్తంగా సూమారు 150కి పైగా సైబర్ నేరాలకు పాల్పడి ప్రజలను మోసం చేసి పెట్టుబడుల రూపంలో కోట్ల రూపాయల డబ్బులను వసూళ్లకు పాల్పడగా, ఈ సైబర్ నేరస్థుల జంట తెలంగాణ రాష్ట్రంలో 15 నేరాల్లో మూడు కోట్లకు పైగా డబ్బు వసూళ్ళు చేసినట్లు నేరస్థులు అంగీకరించడం జరిగింది. ముఖ్యంగా ఇంత మొత్తంలో మోసానికి పాల్పడిన నిందితులు ఏ ఖాతాలకు డబ్బు మళ్ళీంచారు అనేదానిపై కూడా విచారణ చేపట్టడంతో పాటు ఈ నేరాల్లో ప్రత్యక్ష్యంగాని, పరోక్షంగాని పాల్గోన్న నిందితులు అరెస్టు చేయడం కూడా జరుగుతుందని. అలాగే నిందితులు వినియోగించిన బ్యాంక్ ఖాతాల సంబందించిన లావాదేవిలను నిలిపివేయవద్దాయని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ సైబర్ నేరస్థుల జంటను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్స్ ఏసీపీ విజయ్ కుమార్, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్.ఐలు చరణ్‌కుమార్, శివకుమార్, ఏఏఓ సల్మాన్‌పాషా, కానిస్టేబుళ్ళు రాజు, ఆంజనేయులు, దినేష్, అనూషలను పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో అదనపు డీసీపీ రవి పాల్గొన్నారు.

# బయ్యారం రైతులు అధైర్య పడవధ్ధు

**● అన్నీ విధాలుగా అదుకుంటాం: మంత్రి సీతక్క..**

**బయ్యారం, సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):**బయ్యారం మండలంలో వరదల వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.శనివారం అర్ధరాత్రి కుండపోత వర్షం కురవడంతో మండలంలోని పాఖాల ,పందిపంపుల వాగులు పొంగిపొర్లి మండల వ్యాప్తంగా ఈ వాగుల పరి వాహక పంట పొలాలు నష్టం పోయాయని రైతులు అధైర్య పడవద్దు అని నష్టపోయిన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.వర్షాలకు ఇంటి గోడలు కూలి పోవడంతో కొన్ని కుటుంబాలు నష్టపోయాయని ఆ కుటుంబాలను పరామర్శించి, ఇళ్ళు కూలిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని భరోసా కల్పించి ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం అల్లిగూడెం సమీపంలో పందిపంపుల వాగును పరిశీలించి బ్రిడ్జి ఖానాలలో చెత్త జామ్ కావడంతో వరద



నీరుకు ఆటంకం ఏర్పడిందని వెంటనే చెత్తను తొలగించాలని ఇరిగేషన్ డీఈ కృష్ణను మంత్రి ఆదేశించారు.అనంతరం మంత్రి విలేఖరులతో మాట్లాడుతూ అకాల వర్షంతో మూడు జిల్లాల్లో చాలా నష్టం జరిగిందని అన్నారు. తక్షణ సహాయం కింద మహబూబాబాద్ జిల్లాకు 5 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. వరదల వల్ల నష్ట పోయిన రైతులకు వ్యవసాయ అధికారులు గిరిజన, గిరిజనేతర వ్యత్యాసం లేకుండా సర్వే చేయాలని అధికారులను అదేశించారు. మహబూబాబాద్ జిల్లా సిఎం రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ రాలేదని,షెడ్యూల్ వస్థే మీడియా తెలియ చేస్తామని తెలిపారు.అనంతరం సుద్ద రేవు గ్రామ సరిహద్దుల్లో పంది పంపులలో లేవల్ బ్రిడ్జి ఎత్తు పెంచాలని స్థానికులు మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపి బలరాం నాయక్ , సొసైటి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, భూక్య ప్రవీణ్ నాయక్, ముసలయ్య,వెంకటపతి , తిరుమల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి ,ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకులాల్లో ఆత్మవిశ్వాసన్ని బోదించే పేరుతో బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని ఉపశమహరించుకోవాలి

**● భానాస జాతీయ అధ్యక్షులు జిడి సారయ్య**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణా ప్రభుత్వం అధ్వర్యంలో నడుస్తున్న సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షణ నిమిత్తం 'బ్రహ్మకుమారీస్' వారితో ఒప్పందం కుదుర్చుకుని 5 రోజుల శిక్షణాశిబిరాలు నిర్వహిస్తున్నట్టు తెలుస్తుంది,ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం 1995 జాతీయ అధ్యక్షులు జిడి సారయ్య పి సి డబ్ల్యూ న్యూస్ తో మాట్లాడుతు విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, విద్యాజ్ఞానాన్ని పెంచడం కోసం మీరు ఆలోచించడం హర్షణీయం. కానీ విద్యార్థుల్లో సమగ్ర జ్ఞానాభివృద్ధికి, మానసిక వికాసానికి మీరు ఎన్నుకున్న విధానము సరియయైనది కాదని మీకు విన్న వించుకుంటున్నాను. మీరు బ్రహ్మకుమారీస్ ల కు 5 రోజుల శిక్షణాకార్యక్రమాన్ని అప్పజెప్పే ప్రయత్నాన్ని నిరసిస్తున్నాము. వారు విద్యార్థుల్లో కర్మయోగము, భక్తియోగము, రాజయోగము అని అధ్యాత్మిక చింతనకే పూర్తి ప్రాధాన్యత ఇస్తారు. విద్యార్థులకు ప్రస్తుత సమకాలీన సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వారికి శిక్షణ ఉండాలి కానీ మతపరమైన, ఆధ్యాత్మిక, అభౌతికమైన, అశాస్త్రీయమైన జ్ఞానాన్ని అందించేప్రయత్నం పూర్తిగా సెక్యులర్ విధానాలకు విరుద్ధమైనది, అప్రజాస్వామికమైనది. శారీరక, మానసిక శక్తియుక్తులను ఏకాగ్రతను, విద్యాపరమైన జ్ఞానాన్ని పెంచడానికి, ఎందరో సైకాలజిస్టులు ఉండగా మీరు విద్యార్థులను తిరోగమనంలోకి పురికొల్పే ఇలాంటి ప్రయత్నాలను విరమించుకోగలరని కోరుచున్నాము. ప్రస్తుత సమాజంలో విద్యార్థుల్లో సమాజ వ్యతిరేక, పోకడలను, లైంగిక, నేర ప్రవృత్తిని నివారించాలంటే విద్యార్థులకు కావలసిన శాస్త్రీయ ఆలోచనలను పెంచాలి, మూఢనమ్మకాలను పారదోలే విధంగా కార్యక్రమాలు ఉండాలి, విద్యార్థుల్లో విలువలతో కూడిన విద్య జీవన నైపుణ్యాలు కౌమారవిద్య శాస్త్ర సాంకేతిక విద్యాజ్ఞాన్ని అందించాలి. వీటితోపా టు విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక సేవాధృకృథం పెంచేవిధంగా, వారి వారి జ్ఞాన సంపద ఈ దేశ అభ్యున్నతికి ఉపయోగపడేలా ఉండాలి. ఈ దేశ ప్రయోజనాలను నెరవేర్చేధంగా శిక్షణనివ్వాలి. సత్ప్రవర్తన సిన్సియారిటీ, నీతి నిజాయితి, రాజ్యాంగ స్ఫూర్తి వంటివి విద్యార్థులకు అవసరం.



ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు ఏయే రంగాలలో ఆసక్తి ఉన్నదో ఆయారంగాలలో వారిని ప్రోత్సహించాలి, అట్టి గమ్యాన్ని చేరడానికి నిరంతర, కృషి, ప్రణాళిక, పట్టుదల పెంచేవిధంగా బోధానా నైపుణ్యాలు కావాలి. అందుకు విద్యావేత్తలను, మానసిక శాస్త్రవేత్తలను, వివిధ అంశాలలో నైపుణ్యతగల పెద్దలతో శిక్షణ ఇప్పించాలి. బ్రహ్మకుమారీస్ విధానాలను గమనిస్తున్న ఎవరికైనా తెలుస్తుంది, దయచేసి, అట్టి ప్రయత్నాలను విరమించుకొని ప్రస్తుత సమకాలీన పరిస్థితులకనుగుణమైన, ప్రజాస్వామ్య బద్ధమైన పద్ధతుల్లో శిక్షణ ఇచ్చి విద్యార్థుల్లో ఉన్నతమైన విలువలను,జీవననైపుణ్యాలను పెంపొందించుటకు ప్రణాళికలు చేస్తారని కోరుకుంటున్నాము. ఇప్పటికే మూఢనమ్మకాల్లో కూరుకుపోయి, సామాజికంగా, ఆర్థికంగా ఎంతో వెనుకబడిఉన్న దళిత, పేద విద్యార్థుల్లో రాజ్యాంగ స్ఫూర్తిని నింపే, సెక్యులర్ విధానాల్లో ప్రగతిపథంలో పయనించేవిధంగా శిక్షణా కార్యక్రమాలు చేపట్టలని అన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు..

**- కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాజీపేటలోని హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ దర్గా ఉత్సవాలకు హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, గండ్ర సత్య నారాయణ, మేయర్ గుండు సుధారాణి, ఎర్రబెల్లి స్వర్ణ, దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా గార్లతో కలసి దర్గా వద్ద ఎంపి డా .కడియం కావ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం దర్గా వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఎంపీ కడియం కావ్య స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఆధ్మాత్మిక భారతావనిలో ఉర్సు ఉత్సవాలు హిందూ, ముస్లిం మతసామరస్యానికి, సమైక్యతకు ప్రతీకలుగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## వరద బాధితులకు రెషన్ కిట్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ ఎంపీ...



**ఖమ్మం, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్రమున్నేరు వరదల వల్ల ఇండ్లల్లో బురద నిండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న వరద బాధితులకు బియ్యం, కందిపప్పు, ఉల్లిపాయలు,ఆలుగడ్డలు, మంచి నూనె, కూరగాయలు పంపిణీ చేసిన బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.

## కడెం ప్రాజెక్టుకు పరిశీలించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు...



**నిర్మల్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో సోమవారం రాత్రి జిల్లా కడెం ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు.ప్రాజెక్టులోని వరద నీరు ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ వర్షాల కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

## భారీ వర్షాలు. 20లక్షల ఎకరాల్లో పంట నష్టం



**హైదరాబాద్,సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలు ప్రాంతాల్లో వరదకు లక్షల ఎకరాల్లో వరి, పత్తి తదితర పంటల కొట్టుకుపోగా మరిన్ని లక్షలాది ఎకరాల్లో పంట నీట మునిగింది.శని, ఆదివారాల్లో కురిసిన భారీ వర్షాలకు తెలంగాణ వ్యాప్తంగా పంట నష్టం దాదాపు20 లక్షల ఎకరాల వరకు ఉంటుందని వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది.ప్రస్తుతం వరి పిలక దశలో ఉండడం, పత్తి పూత దశలో ఉండడంతో భారీ వర్షాలు పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భారీ వర్షాలకు పత్తి గూడ రాలిపోతోంద ని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది వానాకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 1.10 కోట్ల ఎకరాల్లో వివిధ పంటలు సాగుయ్యాయి. అత్యధికంగా దాదాపు 49లక్షల ఎకరాల్లో వరి, 43లక్షల ఎకరాల్లో పత్తి సాగయింది. ఇక మొక్కజొన్న 4.88 లక్షల ఎకరాలు, కంది 4.60లక్షల ఎకరాల్లో, సోయాబిన్ 3.84లక్షల ఎకరాల్లో సాగు అవుతోంది. భారీ వర్షాలకు మహబూబాబాద్, ములుగు, ఖమ్మం, నల్గొండ, నాగర్‌కర్నూలు, మహబూబ్‌నగర్, హన్మకొండ, భద్రాద్రికొత్తగూడెం, జనగామ జిల్లాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.

## ఖమ్మం వరద బాధితులను స్వయంగా కలిసి పలు విషయాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి....

**ఖమ్మం, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం మార్గమధ్యలో సూర్యాపేటలో ఆగి, ఆ జిల్లాలో జరిగిన నష్టంపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూర్యాపేట కలెక్టరేట్ లో మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పరిస్థితిని సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లాలోని నాయకన్ గూడెం దగ్గర దెబ్బ తిన్న రోడ్డు అక్కడి నుంచి పాలేరు – పాలేరు రిజర్వాయర్ లెఫ్ట్ కెనాల్ ను, అక్కడ దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఖమ్మం పట్టణంలో మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలైన రాజీవ్ గృహకల్ప కాలనీ, ఎఫ్సీఐ రోడ్డు, బొక్కలగడ్డ కాలనీ, పెద్ద తండా తదితర ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారినుద్దేశించి ప్రసంగించి భరోసానిచ్చారు.



# సంక్షేమ పథకాల స్ఫూర్తిదాయకులు వైయస్సార్



**హనుమకొండ ప్రతినిధి: సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంక్షేమ పథకాలు గురించి మాట్లాడాలంటే వై.ఎస్ కి ముందు తర్వాత అని చెప్పుకోవాల్సిందేని, సంక్షేమ పథకాల మార్గదర్శి అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. సోమవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి కీ.శే వైస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గార్లతో కలిసి పూలమాల వేసి, నివాళీలు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాల ప్రధాత అన్నదాతల ఆత్మ బంధువు అందరి ముఖ్యమంత్రి వై.ఎస్సార్ భారతదేశంలోనే అప్పటివరకు ఎవరూ చేపట్టని సాహసయాత్ర వైఎస్సార్ చేశారు. 2003లో 1,500 కిలో మీటర్ల సుదీర్ఘ యాత్ర చేపట్టారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి, ఉచిత కరెంట్ పై తొలి సంతకం, రైతులకు ఋణాలు మాఫీ. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 2లక్షల ఆర్థిక సాయం తో తన కార్యక్రమాలను ప్రారంభించారు. ఆరోగ్య శ్రీ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం. పేదవిద్యార్థులకు ఫీజురీఎమ్మెబర్సిమెంట్ ఇచ్చి ఉన్నత విద్యకు దగ్గర చేసిన మహానేత దాదాపు 30 లక్షల మందికి ఇండ్ల పట్టాలు,పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చిన మహానేత వృద్ధులకు, వికలాంగులకు,వితంతువులకు పెన్షన్లు పెంపు మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చి వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి జలయజ్ఞం ద్వారా వ్యవసాయానికి నీళ్లు అందించిన ఘనత వై ఎస్ఆర్ అని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా దూరమైనా ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, అనుబంధ సంఘాల అద్యక్షులు బంక సరళ, కూర వెంకట్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బిసీ లక్ష్మణ్, నాయిని లక్ష్మా రెడ్డి, నల్ల సత్యనారాయణ, తౌటం రవీందర్, హన్మకొండ్ రాజేందర్, రహీమున్నిస్సా బేగం, తాళ్ళపల్లి మేరీ, కొంటె సుకన్య, నాంపల్లి ప్రభాకర్, ఎస్. కుమార్ యాదవ్, రావుల సదానందం, మండల సమ్మయ్య, మొహమ్మద్ జాఫర్, అన్వేశ్వరపు సురేందర్, కే. సమ్మయ్య, కే. కృష్ణ, సమద్, సుగునాకర్ రెడ్డి, బి. యాదగిరి గౌడ్, మల్లం కుమార్, కొండా నాగరాజు, నిఖిల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ కుటుంబానికి అండగా ఉంటా..

- 10వేల తక్షణ ఆర్థిక సాయం
- ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని హామీ
- పద్మశాలి కులస్తుల ఆర్థిక సాయం చెక్కు అందజేత
- అభయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన నవీన్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ కుమార్ పల్లి కి చెందిన నిరుపేద పద్మశాలి కులస్తుడైన నవీన్ భార్య నిఖిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సొంత ఇల్లు లేకపోవడంతో కర్మకాండలు స్మశాన వాటిక లోనే ఉంటూ నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న అఖిల భారత పద్మశాలి హనుమకొండ జిల్లా కమిటీ వెంటనే స్పందించి ఆర్థిక సహాయానికి ముందుకు వచ్చింది. రాష్ట్రంలోని పద్మశాలి కులస్తులు తోచిన సహాయం చేయడంతో వచ్చిన రూ. 1.60 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కులస్తులంతా ఒక్కటై తమకు తోచిన విధంగా ఆర్థిక సాయం చేయడం హర్షించదగ్గ విషయమని, మిగతా కులస్తులు ఈ ఆర్థిక సాయం ను ఆదర్శంగా తీసుకొని నిరుపేదలకు బాసటగా నిలువాలన్నారు. కుటుంబానికి ప్రభుత్వం తరఫున సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు, ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే అభయ హాస్పిటల్ స్పందించి బాధ్యత కుటుంబానికి పదేళ్లపాటు ఉచిత వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చింది. అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వద్నాల నరేందర్ మాట్లాడుతూ కుల ఐక్యతకు నిదర్శనం ఈ కార్యక్రమం అని, పద్మశాలి కులస్తులంతా నిరుపేదలకు సాయం చేయడానికి ముందుకు రావాలని, మునుముందు కమిటీ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.పద్మశాలి ఉమ్మడి వరంగల్ జిల్లాల సంఘం అధ్యక్షులు బచ్చు ఆనందం, ఆడెపు రవీందర్, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు,రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, తవుటం రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పోరండ్ల రమేష్, వెంగల వేణుగోపాల్, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, కోశాధికారిసంతోష్ రాజ్, కార్యవర్గ సభ్యుడు వెంగళ బాలకృష్ణ,కుల బాంధవులు పాల్గొన్నారు.

# కాళోజీ కళాక్షేత్రం పనులను త్వరితగతిన పూర్తి చేయండి

- ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 9వ తేదీన కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం నాటికి అన్ని పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ బాల సముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను నగరం మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాళోజీ కళా క్షేత్రంలోని వివిధ విభాగాలను సందర్శించి వాటి గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి మాట్లాడుతూ కళాక్షేత్రంలోని ఏవైనా అదనపు పనులు ఉంటే నాలుగు రోజుల్లోగా పూర్తిచేయాలన్నారు. సెప్టెంబర్ 9 వ తేదీ నాటికి ప్రారంభోత్సవానికి అంతా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. వీరి వెంట పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం బీసీల డిమాండ్లను అంగీకరించాలి..

- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు,సహాయ కార్యదర్శి రాజమౌళి



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన బీసీ కులగణనను జరిపి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థలు ఎన్నికలు జరపాలని జరుగుతున్న ఆమరణ నిరాహార దీక్షలకు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు, రాష్ట్ర సహాయ కార్యదర్శి నేదునూరి రాజమౌళి సంపూర్ణ మద్దతును ప్రకటించి సంఘీభావాన్ని తెలిపారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ వద్ద చాపర్తి కుమారస్వామి గాద్గే ఆమరణ నిరాహార దీక్ష సోమవారంతో తొమ్మిదో రోజుకు చేరింది .ఈ దీక్షకు వెంకట్రాములు,రాజమౌళి సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ కామారెడ్డి లో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు పరచాలని డిమాండ్ చేశారు .బిసి డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా జరుగుతున్న ఆమరణ నిరాహార దీక్షలకు ప్రజాస్వామ్య వాదులంతా మద్దతు తెలపాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని డిమాండ్ల అమలుపై స్పష్టమైన హామీ ఇచ్చి నిరాహార దీక్షలు విరమింపచేయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఉద్యమం ఉధృతం అయితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బీసీ నాయకులు ధర్మపురి రామారావు, ఆడెపు నగేష్, బేతి రమేష్, కొడారి రమేష్, కేడల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

# వర్ధన్నపేటలో వరద దాటికి కొట్టుకుపోయిన నాలాలను పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట మండల కేంద్రంలోని వర్ధన్నపేట ఏసీబీ కార్యాలయం, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నాలాలు సరిగా లేక రోడ్డుపై నీళ్లు రావడంతో సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆ ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి కోతకు గురైన రోడ్డును పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు మరమ్మతు పనులు చేయాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# తేలికపాటి వర్షాలకు రోడ్లపై నీళ్లు అగొద్దు..

- నాళాలు మూత పడేలా నిర్మాణాలు చేపట్టవద్దు..
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై అధికారులకు సూచనలు
- కుడా, ఆర్, బి, ఎన్ హెచ్ అధికారులతో క్షేత్ర స్థాయి పరిశీలన

**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తేలికపాటి వర్షాలకు సైతం ప్రధాన రహదారుల వెంట నీరు నిలువకూడదని, నాళాలు బహిరంగంగా ఉండేలా నిర్మాణాలు చేపట్టుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్న వరంగల్ మహానగరంలో వర్షాల ప్రభావంతో చిన్నచూపు కావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బాలసముద్రం ప్రధాన రోడ్డును కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ఆర్ , బి ఈ ఈ సురేష్ బాబు, ఎన్ హెచ్ డి ఇ ఇ కిరణ్ (నేషనల్ హై వే) కు ఈ ఈ భీమ్ రావు, పీసీసీ మెంబర్ బట్టి శ్రీనివాస్ రావు, అధికారులతో పరిశీలించారు. నిర్మాణం చేపట్టే ప్రతి పనిలో శాశ్వత పరిష్కారం ఉండేలా పనులు జరగాలని తెలిపారు. ప్రధాన రోడ్ల పక్కన ఉన్న నాళాలు(సైడ్ డ్రైన్)లు బహిరంగంగా ఉండేలా చూడాలని, దుకాణ సముదాయాల యాజమాన్యానికి కచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని పేర్కొన్నారు.

## యుద్ధప్రాతిపదికన బిటి రోడ్డు పనులు చేపట్టాలి

పోలీస్ హెడ్ క్వార్టర్ నుంచి యూనివర్సిటీ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా బిటి రోడ్డు నిర్మాణం త్వరగతిని పూర్తి చేయలని, బ్రిడ్జి నిర్మాణం పూర్తి స్థాయికి చేరుకుందని కోరారు. భారీ వర్షాలకు సైతం నాయిమ్ నగర్ మోరి ఆవరణలో నీరు సజావుగా సాగడం పట్ల ప్రజలకు మన ప్రభుత్వం పట్ల నమ్మకం ఏర్పడిందని, భవిష్యత్ లో ప్రధాన నాళాల్లో వర్షాలకు నీరు నిలువలు ఉండవని ఎమ్మెల్యే అన్నారు. బ్రిడ్జి నిర్మాణ ఆవరణలో సుందరికరణ పనులు, పాదచారులు మార్గం రెండు సమవుజ్జిగా కొనసాగించాలని కోరారు.





# రిటైర్డ్ కేయూ ప్రొఫెసర్ భద్రు నాయక్ కన్నుమూత



**హనుమకొండ ప్రతినిధి: సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ యూనివర్సిటీ మాజీ చరిత్ర విభాగాధిపతి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుగులోతు భద్రు నాయక్ సోమవారం కన్నుమూశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సామాజిక ఉద్యమ కారులుగా అనేక జాతి ఉద్యమాలలో, హక్కుల ఉద్యమాలలో పాల్గొన్నారు. ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శకం వహించి ప్రోత్సాహించారు. గత కొద్ది రోజులుగా భద్రు నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. అకస్మిక మృతి పట్ల చింతిస్తూ ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పలువురు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యుల కు పలువురు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.

# రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య..

- మొగుళ్ళపల్లిలో విషాదం



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 2(పిసీడబ్ల్యూ న్యూస్):** మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కొడాలి శ్రీకాంత్ 27 అనే యువకుడు సోమవారం ఉదయం రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తుల కథన ప్రకారం.. మండల కేంద్రంలోని కొడారి కొమురయ్య.లక్ష్మీ దంపతులకుఇద్దరు కుమార్తెలు. కుమారుడు శ్రీకాంత్ ఉన్నారు. డిగ్రీ పూర్తి పూర్తిచేసే ఎలాంటి ఉద్యోగం లేకపోవడంతో ఇంటి వద్దనే ఉంటు తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయ పనుల్లో సహకరిస్తున్నాడ ని తెలిపారు. కాగా సోమవారం ఉదయం ఇంట్లో తన తల్లిదండ్రులతో కొన్ని డబ్బులు కావాలని అడగగా తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వకపోవడంతో శ్రీకాంత్ మనస్థాపం గురై క్షణని ఖ ఆవేశంతో ద్విచక్ర వాహనంపై కరీంనగర్ జిల్లా జమ్మికుంట రైల్వే స్టేషన్ పరిధిలోని బిజిగిరి షరీఫ్ గ్రామం వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న డు. శ్రీకాంత్ ఆత్మహత్య విషయం మొగుళ్ళపల్లిలో తెలియడంతో గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి. శ్రీకాంత్ కు వివాహం కాలేదు.

# ఎస్సీ,ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆరెల్లి రాములు



**ఓదెల, 02 సెప్టెంబర్ (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా అడిషనల్ సెషన్స్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన అరెల్లి రాములు నియమితులయ్యారు. ఇప్పటికే కరీంనగర్ జిల్లా రెండవ అదనపు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కూడా ఆరెల్లి రాములు కొనసాగుతున్నారు. ఆరెల్లి రాములు నియామకం పట్ల కనగర్తి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ వర్షాలకు కూలిన బ్రిడ్జి పరిశీలించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్




**మరిపెడ, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం పురుషోత్తయిగూడెం గ్రామంలో ఉన్న బ్రిడ్జి గత రెండు రోజుల వర్షాలతో కూలిపోయింది. ఈ సంఘటనపై స్పందించిన డాక్టర్ రామచంద్రనాయక్ ఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. బ్రిడ్జి మరమ్మతులు చేస్తామని,దీర్ఘకాలిక పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. డాక్టర్ రామచంద్రనాయక్ ప్రజల సమస్యను శ్రద్ధగా వినికిడి చేశారు. ఆయన డోర్నకల్ నియోజకవర్గంలో ముంపు కు గురైన గ్రామాల ప్రజలకు వెంటనే అవసరమైన వసతులు అందించేందుకు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, మరిపెడ పార్టీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్, మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు కొమ్మినేని సతీష్, మరిపెడ టౌన్ ప్రెసిడెంట్ తాజుద్దీన్ ఇతర నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి, నివాళులు




**కరీంనగర్, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో వై యస్ ఆర్ చిత్ర పటానికి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు కార్యకర్తలు వై యస్ ఆర్ అభిమానుల పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**గంగాధర, 2(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గంగాధరమధురనగర్ చౌరస్తాలో పవన్ కళ్యాణ్ బర్త్డేసందర్భంగా పవన్ కళ్యాణ్ అభిమానులు కేక్ కటింగ్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ అభిమానులు గొంటి సంజీవ్ కుమార్, నరుకుల గంగన్న,కోల అనిల్ కుమార్,గడ్డ మీది పరశురాం గౌడ్, భానుచందర్గౌడ్ , రాకేష్ గౌడ్,అరవింద్, జేమ్స్, దేశెట్టి శ్రీనివాస్, రావుల సతీష్ అభిమానులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ భవనాలను పరిశీలించి చర్యలు తీసుకోండి

**● కాసిపేట ఎంపీడీవోకు వినతి పత్రాన్ని సమర్పించిన సూరం సంపత్ కుమార్**



**కాసిపేట మండల ప్రతినిధి,సెప్టెంబర్ 2(పిసి డబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో కొన్ని పురాతన భవనాలు శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు ఏమి జరుగుతుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. సోమవారం కాసిపేట మండల ఎంపీడీవోకు భారీ వర్షాలు నేపథ్యంలో ప్రభుత్వ భవనాలు శిథిలావస్థకు చేరుకున్న వాటిపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ మరియు మండల ఉపాధ్యక్షుడు బాకీ కిరణ్ కుమార్ వినతి పత్రాన్ని సమర్పించారు. వారు ఇచ్చిన వినతిపత్రంలో ముత్యాలపల్లి బైపాస్ రోడ్డు వద్ద గల ప్రభుత్వ పశు వైద్యశాల ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని తక్షణమే పరిశీలించి పశు వైద్యశాలపై ఒక నిర్ణయం తీసుకోవాలని కోరమని అన్నారు.

## అధికారులతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర, 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గంగాధరలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో అధికారులతో మరియు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి చెరువును పరిశీలించి ప్రజల ఇబ్బందులు తెలుసుకున్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ గారు, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మరియు ప్రజలు పాల్గొన్నారు.



# కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన డైరెక్టర్ ప్రీత



**గంగాధర, సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం.కాచిరెడ్డిపల్లి గ్రామంలో ఫాతిమానగర్ అడోరేషన్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు బాలికలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిస్టర్ ప్రీతా ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు. బాలికలకు.జీవనోపాధి కల్పించే వృత్తి విద్యా కోర్సులు శిక్షణ టైలరింగ్.ఫ్యాషన్ డిజైనింగ్. కంప్యూటర్.బ్యూటిషన్. కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇప్పించి వారిని ప్రయోజకులను చేయడానికి సంస్థ పని చేస్తుందని అన్నారు.విద్య వైద్య సామాజిక మరియు స్వచ్ఛంద సేవలను పెంపొందిస్తూ మతాలకతీతంగా సాంఘిక సాంస్కృతిక భాషాపరమైన కులవర్గాల జీవన స్థితగతులపై చైతన్య పరుచుట జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను ఆమె కోరారు. సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ దీప్తి.వెలంగిని.సంస్థ ప్రతినిధులు మంత్రి మల్లేశం.శ్రీనివాస్ రెడ్డి.రమేష్.రూప.మౌనిక.గ్రామ తాజా మాజీ సర్పంచ్ జోగు సాగర్.ఉప సర్పంచ్ బచ్చు రాజేశ్వరి.గ్రామ విఒఎ.పెండ్యాల సువర్ణ.విఒఎ అధ్యక్షురాలు బచ్చు బాగ్య.తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులపై కుల వివక్ష చేసే వారిని సర్వీస్ నుండి తొలగించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయినవి, స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల కోసం రాజ్యాంగం వచ్చి 74 సంవత్సరాలు కూడా పూర్తి అయినవి. పల్లెటూర్లలో చదువురాని వారు కూడా అందరూ కుల మతాలకు అతీతంగా అన్యోన్యంగా కలిసిమెలిసి ఉంటారు.కానీ విద్యావంతులు,మేధావులు, ఉ ద్యోగం చేస్తూ సమాజాన్ని మార్చే ఉద్యోగ, ఉపాధ్యాయులు మాత్రం వారు పనిచేస్తున్న ఆఫీస్ లలో , పాఠశాలలో మాత్రం ఇంకా కులం కులం అంటూ తమ అక్కసును కొనసాగిస్తూనే ఉన్నారు. మొన్న రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల కస్తూరిబా గాంధి పాఠశాలలలో కుల వ్యవస్థను మార్చే ఉపాధ్యాయులే విద్యార్థులను కులం పేరుతో దూషిస్తూ ఇబ్బందులకు గురిచేయ్యటం చాలా దారుణం. ఇలాంటి అవమానీయ మాటలకు పాల్పడ్డ ఉపాధ్యాయురాళ్లను సర్వీస్ నుండి తొలగించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మీసాల మల్లిక్ అన్నారు. వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటూ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సమాజం సిగ్గుపడేలా చాలా మంది ఉద్యోగ ఉపాధ్యాయులు వారు పనిచేస్తున్న కార్యాలయం, పాఠశాలలో తోటి ఎస్సీ ఎస్టి, ఉద్యోగ ఉపాధ్యాయులపై వివక్ష కొనసాగుతూనే ఉంది. అగ్రకుల ఉద్యోగులు చెప్పినట్లే వినాలి, ఒక వేళ వినపోతే తోటి ఉద్యోగులని కూడా చూడకుండా అవహేళన చేస్తూ పైచాచ్చిక ఆనందం పొందుతారు. కనీస మర్యాద లేకుండా నువ్వు, నువ్వు అంటూ పిలుస్తూ, ఎవరైనా ఎస్సీ ఎస్టీ, ఉద్యోగులు ఎదురు తిరిగి మాట్లాడితే మీరు రెసర్వేషన్లో వచ్చింద్రని హేళన చేస్తున్నారు. ప్రతి విషయానికి రిజర్వేషన్లు అంటూ ఎత్తి పొడుస్తున్నారని చాలామంది ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఇంకా అధికారులైతే ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల వివక్ష కనపరుస్తూ మెమోలు సస్పెన్షన్లకు గురి చేస్తూ ఆటవిక ఆనందాన్ని పొందుతున్నారు. ఇంకా కుల వివక్ష ఉండడం సిగ్గుచేటు, విద్యావంతులు, ఉద్యోగాలు చేస్తూ కూడా సమాజాన్ని మార్చాలి, కులాన్ని నిర్మూలించాలని మీసాల మల్లిక్ అన్నారు, ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రాజన్న సురేష్, ఐలన్న రవీందర్, శివకుమార్, రంగన్న, స్వరన్ సింగ్, శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

# అధికారుల సూచనలు పాటించాలి

**● అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలి ● వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్**

**● తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశం**

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అధికారుల సూచనలు తప్పకుండా పాటిస్తూ ముందుకు వెళ్లాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.ఇల్లంతకుంట మండలం జవారిపేట – నర్సక్కపేట గ్రామాల మధ్యగల బిక్క వాగు, అదే మండలంలోని కందికట్కూరు గ్రామంలో లోలెవల్ వంతెన, జవారిపేట గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో నిలిచిన నీటిని, జవారిపేట– గన్నెరువరం రోడ్డును కలెక్టర్, ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. జవారిపేట – నర్సక్కపేట రోడ్డు మరమ్మత్తు చేయించాలని, పూర్తి స్థాయిలో నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జవారిపేట జీపీ వద్ద ఉన్న ఇండ్ల వద్ద నిలిచిన నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సెక్రటరీకి సూచించారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నర్మాల గ్రామంలోని ఎగువ మానేరు జలాశయాన్నీ కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో సందర్శకులను లోనికి అనుమతించ వద్దని కలెక్టర్ ఆదేశించారు. జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి, వన్ పెల్లి వద్ద లో లెవెల్ వంతెనలు, గర్జనపల్లిలో ఇల్లు కూలి పోగా, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రమేష్, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, ఆయా మండలాల తహసీల్దార్లు ఎం ఏ ఫారూఖ్, భూపతి, మారుతి రెడ్డి, ఎంపీడీఓ శశికళ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**● మంత్రి సీతక్క ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు**



**ములుగు జిల్లా, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 15వ వర్ధంతి సందర్భంగా వైఎస్ ఆర్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి అయన చేసిన సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ జన హృదయ నేత సంక్షేమ సారాధి దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా రైతాంగానికి అండగా రైతు ప్రభుత్వం అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు అని కాంగ్రెస్ పార్టీ ఇస్తే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని నిరూపించిన నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన రైతు భాందవుడు నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణ దాత వైయస్ రాజశేఖరరెడ్డి గారని కొనియాడారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రసాపుత్ సీతారామ్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ సీనియర్ నాయకులు కణతల బుజ్జి నాగేందర్ రావు సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య సాయి బాబు మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి ఎస్సీ సేల్ మండల అధ్యక్షులు పడిదల సాంబయ్య గ్రామ అధ్యక్షులు రమచంద్రపు వేంకటేశ్వర్ రావు వేల్పుగొండ పూర్ణ గ్రామ ఉపాధ్యక్షులు సింగపూరం కృష్ణ మాజీ ఎంపీటీసీలు గోపిదాసు ఏడుకొండలు గుండేబోయిన నాగలక్ష్మీ–అనీల్ యాదవ్ చిక్కుల వెంకటేష్ మహిళ నాయకులు సుమలత స్వరూప సునీత వజ్రామ్మ మాజిత్ యూత్ నాయకులు వికాస్ గుండె రమేష్ మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# జనవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం




**హుజూరాబాద్, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డి పేట గ్రామంలో సోమవారం నాడు లక్ష్మీనరసింహ హాస్పిటల్ హన్మకొండ వారి సౌజన్యంతో జనవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, ఈ వైద్య శిబిరంలో లక్ష్మీ నరసింహ హాస్పిటల్ స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రాజేశ్వరి గ్రామంలోని 100 మంది స్త్రీలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జన వికాస సంస్థ హుజురాబాద్ సెంటర్ మేనేజర్ ఎండి ఖాజా బి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభులకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ జన వికాస సెంటర్ మేనేజర్ ఎండి ఖజా బి, సూపర్వైజర్ రవీందర్, నర్సులు ఫారా, రాజేశ్వరి మరియు హుజురాబాద్ సెంటర్ కోఆర్డినేటర్ లీల, రజిత మరియు కారోబార్ లు తదితర మహిళలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ...

**● కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సహాయం చేయడంలో వివక్ష చూపదు.**

**● దొంతి గోపి, 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**కరీంనగర్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని మారుతి నగర్ 30వ డివిజన్ లో అనుకోని ఆరోగ్య సమస్యలతో అనారోగ్యానికి గురై వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధిని ఆశ్రయించిన డివిజన్ కు చెందిన వంగల లక్ష్మి, నాగుల దివ్య బాధితులకు మంజూరు అయిన సీఎం సహాయ నిధి చెక్కులను నేడు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతి గోపి డివిజనుకు చెందిన కాంగ్రెస్ నాయకులు శీలం రత్నాకర్, మెతుకు కోటేశ్వర్ తదితరులతో కలిసి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నిరుపేదలకు, అభాగ్యులకు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇప్పటికే ఆపద సమయంలో ప్రభుత్వాన్ని ఆశ్రయించిన పేదలందరికీ వివక్ష లేకుండా ఆర్థిక సహాయం అందించడంతోపాటు అత్యవసర చికిత్సల నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేసి ఎంతోమంది ప్రాణాలు నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు.డివిజన్ వాసులకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం కోసం సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కి దొంతి గోపి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



# హనుమకొండ, వరంగల్ జిల్లాల అభివృద్ధి పనులపై సిఎం ప్రత్యేక కార్యదర్శి సమీక్ష



**హనుమకొండ ప్రతినిధి: సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ఇతర ప్రతిపాదిత అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి సమీక్షించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 9వ తేదీన జిల్లా పర్యటన లో భాగంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కుడా ఆధ్వర్యంలో చేపడుతున్న కాళోజీ కళా క్షేత్రం, ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ, వరంగల్ బస్టాండ్ నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, స్మార్ట్ సిటీ, ఎయిర్పోర్ట్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రతిపాదిత వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు, ఆక్సిజన్ పార్క్, వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనుల పురోగతి పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో పాటు కుడా, మున్సిపల్, ఆర్ అండ్ బీ, సాగునీటి పారుదల, రెవెన్యూ, తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. అదేవిధంగా రెండు జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలు, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జిల్లాల్లో చేపట్టిన, చేపట్టనున్న ప్రతిపాదిత అభివృద్ధి పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , హనుమకొండ,నర్సంపేట ఆర్డీవోలు వెంకటేష్, కృష్ణవేణి, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్షాలు ,వరదలతో నష్టపోయిన ప్రజలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

- ప్రగతిశీల మహిళా సంఘం(POW) మహాసభ డిమాండ్




**హైదరాబాద్, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది అని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభ ఆవేదన వ్యక్తం చేసింది. వర్షాలు ,వరదలతో నష్ట పోయిన ప్రజలను కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు ఆదుకోవాలని మహాసభ లో %ూాఔ% రాష్ట్ర అధ్యక్షులు జి ఝాన్సీ డిమాండ్ చేసారు. గత మూడు రోజులుగా హైదరాబాద్ నగరంలో ప్రగతిశీల మహిళా సంఘం 7 వ మహాసభలు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా మహాసభ పై డిమాండ్ చేసిందని తెలిపారు.మూడో రోజు మహాసభలో భాగంగా మహిళా సంఘం ప్రణాళిక ను రాష్ట్ర ఉపాధ్యక్షులు అనసూయ ప్రవేశపెట్టారు. మహాసభ కూలంకషంగా చర్చించి,కొన్ని సవరణలతో ఆమోదించింది. తర్వాత రెండో సెషన్ లో గత మహాసభల నుండి నేటి వరకు జరిగిన కార్యక్రమాల రిపోర్ట్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగళప్రద వివరించారు. మహాసభ ఈ కార్యక్రమాల రిపోర్ట్ ను సమీక్షించి,చర్చించి ఆమోదించింది.భవిష్యత్ లో చెయ్యాల్సిన కార్యక్రమాలను చర్చించి తీర్మానాలు చేసింది.మహాసభలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు %+%. ఝాన్సీ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై హింస గతం కంటే 6% పెరిగిందని మహాసభ ఆందోళన వ్యక్తం చేసింది. మహిళలపై హింసకు కారణమైన అశ్లీల సంస్కృతి, మద్యం, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలని తీర్మానించింది.మహిళలపై పెరుగుతున్న హింసకు వ్యతిరేకంగా పోరాడాలని మహాసభ పిలుపునిచ్చింది.ఈ మహాసభలో %ూాఔ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగళప్రద,అనసూయ, డా.సరిత పిట్ల, జ్యోతి, సీత, గీత తదితరులు పాల్గొన్నారు.

# లాభాలు రాంకీ కంపెనీకి.. రోగాలు పేద ప్రజలకు..






**జవహార్ నగర్, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** జవహార్ నగర్ మున్సిపల్ పరిధిలో డంపింగ్ యాడ్ పక్కనే ఉన్న కార్మిక నగర్ ప్రజల కష్టాలు వర్ణనా అతీతం కార్మిక నగర్ పక్కనే ఉన్న చెరువులోకి లిచ్డ్ వాటర్ విడుదల చేస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న రామ్ కి కంపెనీ యాజమాన్యం అయోధ్య రామయ్య. పర్యావరణ నిబంధనలను తుంగలో తొక్కి లిచ్డ్ వాటర్ ను యదేచ్ఛగా వదులుతూ కీసర మండలంలోని గొలుసుకట్టు చెరువులను కలుషితం చేస్తూ ఉన్నారు. ఒకవైపు కుండబోత వర్షం మరోవైపు డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న మురుగునీరు అందులో పురుగులు దోమలు విపరీతంగా ఉండి ఆ ప్రాంత ప్రజలకు అనేక వ్యాధులు వస్తున్నాయి. ఈ వాటర్ ని బంద్ పెట్టాలని ఆందోళనలు చేసిన ప్రయోజనం లేదు. అందుకోసం సుమారు 250 కోట్లతో స్థాపించిన లిచ్డ్ వాటర్ ప్యూరిఫై ఏమైంది ఎందుకు ఈ మురికి నీరు ఆవాస ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు అడిగే వాళ్లే లేరు స్థానికంగా ఉన్న మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు



**టేకుమట్ల, సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంలో టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ జన హృదయ నేత సంక్షేమ సారధి దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రైతాంగానికి మొట్టమొదటిగా రుణమాఫీ, ఆరోగ్య శ్రీ పథకం, బడుగు బలహీన వర్గాల వారికి కార్పొరేట్ విద్యాసంస్థలలో చదువుకునేందుకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి అనేక మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తయారుచేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ప్రతి వ్యక్తి సమయానికి దావఖానకు చేరడానికి అంబులెన్స్ సేవలను, పేద ప్రజలకు కార్పొరేట్ దావఖానాల్లో ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ఆర్గోశ్రీ పథకాన్ని పెట్టి వారి కళ్ళల్లో ఆనందాన్ని చూసిన ఘనత తనదేనని, ఉమ్మడి జాబితాలో ఉన్న వ్యవసాయము, విద్య, వైద్యం లాంటి వాటికి ఉచిత పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల్లో చిరకాలం గుండెల్లో పదిలంగా ఉన్న మహానేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. వారి వర్ధంతి సందర్భంగా వారి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ తో పాటు మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, మాదం కొమరయ్య, శాస్త్రాల కిరణ్, ఆడెపు సంపత్, నల్లబెల్లి విజేందర్, మాజీ సర్పంచ్ పైడిపల్లి సతీష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద నష్టంపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**బయ్యారం, సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో గత మూడు రోజులుగా అల్పపీడనం కారణంగా బారీ వర్షాలు కురవడంతో వాగులు,వంకలు పొంగిపొర్లడంతో పరివాహక పరివాహక ప్రాంతాలలో బారీగా పంట ,రోడ్లు ,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, స్తంభాలు భారీగా నష్టం వాటిలటంపై సోమవారం సొసైటి కార్యాలయంలో అధికారులతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంట నష్టం పై రెవెన్యూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తక్షణమే పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. మండలంలో వరదల వల్ల నష్టపోయిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు ఎక్కడెక్కడ పోయాయో పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలని విద్యుత్కు అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. రోడ్లు మరియు లో లెవెల్ హై లెవెల్ బ్రిడ్జిలు నష్టపోయిన వాటికి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, వరదల వల్ల వంటకాలవలు, చెరువులకు, కుంటలకు గండ్లు పడి మండల వ్యాప్తంగా ఉన్నాయని వాటిని వెంటనే బాగు చేయాలని వాటి అంచనాని నివేదిక ద్వారా ప్రభుత్వానికి ఇవ్వాలని తెలిపారు. వర్షాల వల్ల ఇల్లు, ఆస్తి, ప్రాణనష్టాల పై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయా శాఖ అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండలం వ్యవసాయ, రెవిన్యూ, ఆర్ %ు% బి ,ఇరిగేషన్, విద్యుత్ ,మండల ఎంపిడిఓ, అధికారులతో విడి విడి సమీక్షలు నిర్వహించి ఏ మేరకు నష్టం జరిగిందో వెంటనే శాఖ ల వారిగా తగు నివేధికలు తయారు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.విజయ, ఎంపిడిఓ దైవాధీనం,ఎంపిఓ చంద్రమోహన్ స్వామి, వ్యవసాయ అధికారి రాంజీ నాయక్,మత్స్య శాఖ ఏడిఏ వీరన్న ,పిఆర్ డిఈ వాసు,ఐబి ఏఇ శ్రీకాంత్, సీఐ రవి కుమార్, ఎస్ఐ తిరుపతి తదితరులు ఉన్నారు.

# తుఫాన్ ప్రభావంతో ఏజెన్సీ రైతన్నల గోస

- అకాల వర్షంతో రైతన్నల కంట కన్నీరు
- నీట మునిగిన వరి,పత్తి, మిరప,పంట పొలాలు



**బయ్యారం,సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ఊర్లు ఏర్లు అన్ని ఏకమై వేలాది గ్రామాలు జలదిగ్బంధనానికి గురయ్యాయి.24 గంటల్లోనే 9.87 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదయింది. ఇప్పటికి వరకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం 18 మంది వరదల్లో చిక్కుకొని మృతి చెందారు.అనేక మంది గల్లంతయ్యారు.వారి ఆచూకీ ఇంకా తెలియ రావడం లేదు. రోడ్లు, రైల్వే లైన్లు ధ్వంసమై రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. రైళ్లు, బస్సులు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ వర్ష బీభత్సం వలన వ్యవసాయ రంగం కుదేలైంది.రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. రాష్ట్రవ్యాప్తంగా 220కి పైగా చెరువులు తెగిపోయాయి. వేలాది ఎకరాల పంట భూములు కోతకు గురవటంతో పాటు పొలాల్లో ఇసుక మేటలు పెట్టి సేద్యానికి పనికి రాకుండా పోయాయి. ప్రధానంగా మహబూబాబాద్,ములుగు, ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ,జనగాం, ఉమ్మడి నల్గొండ,నాగర్ కర్నూల్,మహబూబ్ నగర్ లాంటి జిల్లాల్లో భారీగా పంట నష్టం సంభవించింది.మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజానీకం తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని ప్రకృతి విపత్తుగా పరిగణించి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందించాలని పశువులు, కోళ్లు కోల్పోయిన వారి నష్టానికి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని తెగిపోయిన చెరువులు,కుంటలకు గండ్లు పడిన కాలువలకు వెంటనే మరమ్మతులు చేయించాలి. నష్టపోయిన పంటల వివరాలను రికార్డు చేసి తగిన నష్టపరిహారాన్ని అందించాలి.వరద కోతకుగురైన,ఇసుక మేటలు వేసిన భూములు సాగులోకి తెచ్చుకొనేందుకు ఆర్థిక సహకారం అందించాలి.రాష్ట్రంలో తక్షణమే పంటల బీమా పథకాన్ని అమల్లోకి తీసుకురావాలి.ఇంకా వరద ప్రమాదం పొంచి ఉన్నందున ముందస్తుగానే తగిన సహాయక చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## పోలీస్ భయ్యా సలాం... సలాం....



**సిరోలు, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూన్యూస్):** మండల పరిధిలో గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై గుంతల్లు ఏర్పడటంతో సీరోల్ ఎస్ ఐ నగేష్ ఆధ్వర్యంలో ముందస్తుగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సిబ్బందితో రోడ్లపై గుంతల్లను పూడ్చి వేయించడం జరిగింది. వారికి సీరోల్ పరిధిల వారీగా గ్రామా ప్రజల్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డిఎంహెచ్ఓ తంఖీల్లో దొరికిన అనుమాతి లేని దంత వైద్యశాల



**రాజన్న సిరిసిల్ల జిల్లా, 02(పిసి డబ్ల్యూ న్యూస్):** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏం వసంత రావు రాజన్న సిరిసిల్ల ఆదేశాల మేరకు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజగోపాల్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం ప్రైవేట్ హాస్పిటల్ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా విహాన దంత వైద్యశాల ఎటువంటి అనుమతి లేకుండా నడుపుతున్నందుకు గాను జరిమానా విధిస్తూ సరైన పత్రాలు సమర్పించి నిర్ధారిత సమయంలో అనుమతి తీసుకొనగలరని ఆదేశించినైనది. ప్రైవేట్ హాస్పిటల్ ఆకస్మిక తనిఖీల్లో డెమో రాజ్ కుమార్, డిపిఓ ఉమాదేవి, మహేష్ గౌడ్ మరియు విద్యాసాగర్ పాల్గొన్నారు.

## సమస్యను తెలిపిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, 2(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధుర నగర్ గ్రామానికి చెందిన నల్లాల బావి వరద నీరు కొట్టడంతో త్రాగునీరు కాస్త మురుగనీరుగా మారింది ఈ విషయాన్ని వెంటనే గౌరవ శ్రీ డాక్టర్ మేడిపల్లి సత్యం అన్న గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి ప్రజల బాగోగులు తెలుసుకొని అవసరాల నిమిత్తం మధురానగర్ ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి బోరు బావిలో మోటర్ వైర్ స్టార్టర్ అందజేసి అక్కడున్నవంటి ప్రజలకు త్రాగునీరు సమస్యను తీర్చడం జరిగింది. దీని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. మధుర నగర్ గ్రామ సెక్రెటరీ రాధా సులోచన గారు,చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఓద్నాల యజ్ఞేష్ గారు, గంగాధర మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గంగాధర సుదర్శన్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ సిబ్బందిని అభినందించిన టిజిఎన్ పిడిసిఎల్ సియండి

**బయ్యారం,సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** తుఫాన్ ప్రభావం తో ఏడ తెరపు లేకుండా కురుస్తున్న వర్షం కారణం గా,పాకాల ఏరు ఉధృతంగా ప్రవహిస్తూ, బయ్యారం మండలం జగ్గు తండా గ్రామ పంచాయతీ పరిధి లో ఉన్న బంజారాతండా ను ముంచివేసింది.ఈ ప్రాంతం లో 33 కే. వి లైన్ తెగి విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. ప్రజలకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సిబ్బంది సకాలంలో స్పందించి లైన్ ఇన్స్పెక్టర్ సలీం, తన తోటి సిబ్బంది,అనిల్, సురేష్, హనుమాన్ సాగర్, అశోక్, శంకర్ లతో, మరమ్మత్తు చేయించి పలు జాగ్రత్తలు తీసుకొని లైన్ క్లియర్ చేసి విద్యుత్ అందించడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న టీజీ ఎంపీడీసీఎల్ సీ.ఎం.డి వరుణ్ రెడ్డి, ఏ.ఈ సుమన్, గ్రామ ప్రజలు వారిని అభినందించడం జరిగినది.





## వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో మదర్సలో ఫ్రూట్ అండ్ బిస్కట్ పాకెట్స్ పంపిణీ






**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి15వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో 54 వ డివిజన్ కశ్మీర్ గడ్డలోని మదర్సలో పిల్లలకు అరటి పళ్లు బిస్కట్ పాకెట్స్ పంచడం జరిగింది, అనంతరం జిల్లా చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కృషి వల్లె ముస్లిం లకు 4% రిజర్వేషన్ వచ్చింది, ఇవేకాక రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 108 104 అంబులెన్స్ లు షాదిముబారక్ కల్యాణ లక్ష్మీ ఇందిరమ్మ ఇళ్లు 1రూపాయికి కిలో బియ్యం ఇలా చాల మంచి పనులు చేసిన మహ గోప్ప మంచి వ్యక్తి మన రాజశేఖర్ రెడ్డి అని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నెహాల్ అహ్మద్, మొహమ్మద్ కలిముద్దీన్, ఎండీ ఫిరోజ్, మతీన్ ఖాన్, ఎండీ అజీం, అరిఫ్ ఖాన్, ఎండీ మతీన్, ఇబ్రహీం, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఫలించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి



**రామడుగు,సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోపాత బ్రిడ్జి వర్షం కారణంగా కూలడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది అవడం వల్ల స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సిపి గారితో కలెక్టర్ గారితో కలిసి సంబంధిత అధికారులను కొంతమంది డిపార్ట్మెంట్ పోలీస్ వారిని సంఘటన స్థలం వద్దకు రప్పించి రామడుగు నూతన బ్రిడ్జి నుండి వెళ్లకుండా ఆపుతున్నరైతులతో మాట్లాడి వాళ్లకి నష్టపరిహారం ఇప్పించే బాధ్యత నాది అని ఒప్పించి దగ్గర ఉండి ఒక్కరోజులోనే ఇంత పెద్ద సమస్యను తీర్చారు.రామడుగు నూతన బ్రిడ్జి నుంచి రాకపోకలకు శరవేగంగా జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తు ఎమ్మెల్యే.. సాయంత్రంలోగా రాకపోకలు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కోరారు. ఎస్సై సీఐ ఆర్డీవో ఎమ్మార్వో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు. ప్రజలు ఎమ్మెల్యే మేడిపల్లికు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## భారీ వర్షాలని సైతం లెక్కచేయకుండా కరెంటు కష్టాలు తీరుస్తున్న సిబ్బంది

**సంగారెడ్డి జిల్లా, 2(పిసిడబ్లూ న్యూస్ ప్రతినిధి):** ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చెట్లు కూలడం మరియు ట్రాన్స్ఫార్మర్స్ చెడిపోవడం లాంటి కారణాల వల్ల గ్రామాలలో, కాలనిలలో కరెంట్ సరఫరాకి అంతరాయం జరుగుతుంది. ఇలాంటి సందర్భాలలో నిరంతర సరఫరా కోసం సిబ్బంది చేస్తున్న కృషిని ప్రజలు అభినందిస్తున్నారు.నిన్న సంగారెడ్డి జిల్లా పటేల్గూడా లోని బి ఎస్ ఆర్ కాలనిలో ట్రాన్స్ఫార్మర్ దెబ్బతిని ఇళ్ళల్లో కరెంట్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో సమయానికి స్పందించి బారి వర్షంలో క్రెన్ సహాయంతో నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పరిచారు. ఇలాంటి సమయంలో వారి ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా ప్రజల కష్టాలను తీరుస్తున్న సబ్ స్టేషన్ సిబ్బందిని అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు కాలని వాసులు.



## రెండు లక్షల యాభై వేల ఎల్వోసీ మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు సోమవారము రోజున తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్, ద్వారా మంథని నియోజకవర్గంలోని మల్హర్ రావు మండలం వల్లెంకుంట గ్రామానికి చెందిన గడ్డం హర్షణ్ కి 2,50,000 వేల ఎల్వోసీ మంజూరు చేసి ఇప్పించారు. ఈ రోజు మంథని నియోజకవర్గం లోని మల్హర్ రావు మండలంలోని వళ్ళెంకుంట గ్రామానికి చెందిన గడ్డం హార్షన్ కి నెక్ సర్జరీ కి సంబంధించిన ( 2,50,000 ఎల్వోసీ) నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే ం ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2లక్షల 50 వేల ం మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు ఈ రోజు వారికి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి... వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సీ సబ్ ప్లాన్ పనులకు... కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయండి

- ఇంజినీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి ఆదేశం..



**మానకొండూర్, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీల్లో రోడ్లు,డ్రైనేజీ పనులు చేపట్టేందుకు వీలుగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గా నికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన పది కోట్ల రూపాయలతో ఎస్సీ కాలనీల్లో పనులు పట్టాలని, ఇందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక ను వెంటనే తయారు చేయాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక రూపొందిం చిందన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను వందశాతం పూర్తి స్థాయిలో వెచ్చించి పనులు పూర్తి చేయాలని, తద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి వీలుగా చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన అధికారులను కోరారు.ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజినీర్లు రవి ప్రసాద్, మంజుభార్గవి,ఏఈలు సురేందర్ రెడ్డి (తిమ్మాపూర్), వెంకన్న(మానకొండూర్), మల్లేశం (శంకరపట్నం), స్నేహజ్యోతి (గన్నేరువరం), సమ్మయ్య ( బెజ్జంకి), అజహర్ (ఇల్లంతకుంట) తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డిఎం హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ కరీమాబాద్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న పునరావాస కేంద్రాన్ని మరియు ఖిలా వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తుని ఇంటిని సందర్శించి పలు సూచనలు చేశారు.ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నందున కరీమాబాద్ హై స్కూల్ నందు నిర్వహిస్తున్న పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న పునరావాసితులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఖీలా వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తుని ఇంటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి వ్యాధిగ్రస్తుని ఆరోగ్యం పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఇంటింటి జ్వర సర్వే చేపట్టి మందులు పంపిణీ చేయాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.అదేవిధంగా మున్సిపల్ శాఖ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్ మరియు పైరిత్రం స్ప్రే ను పరిశీలించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, సాయంత్రం ఫాగింగ్ చేయించాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు భుజించకుండా పరిశుభ్రమైన వేడి ఆహారాన్ని తీసుకోవాలని మరియు కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ తోట మెడికల్ ఆఫీసర్ అనిత, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జ్ ఏ ఎం ఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ విజయేంద్ర కుమార్, సూపర్వైజర్ సదానందం మరియు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితర వైద్య సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే



**తొర్రూరు ప్రతినిధి,సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రహదారులన్ని జలమయం అయిపోయాయి. గత నాలుగు రోజుల వరకు వేలవేల పోయిన చెరువులన్నీ ఒకరోజు అతి భారీ వర్షానికిచెరువులన్నీ నిండుకుండలా మత్తడి పొంగిపొర్లి రహదారులు అన్నిటిని చిందరవందర చేశాయి. పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూర్ మండలం లో గల వెంకటాపూర్ గ్రామంలో తన పొలం పనుల కోసం వెళ్లిన రైతు అనుకోకుండా వచ్చిన వరద నీటిలో గుండాల చిన్న నరసయ్య వరద ఉధృతి రెండు రోజుల క్రితం కొట్టుకుపోయి మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సోమవారం మృతుని భౌతిక దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భారీ వర్షాలు పడే సమయంలో ప్రజలు, రైతులు ఎవరు కూడా బయటికి రావద్దని కోరారు. వర్షాలు పడే సమయంలో నియోజకవర్గ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి గ్రామాల ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ప్రసూతి సేవల పెరుగుదలకు గైనకాలజిస్ట్‌లకు ప్రత్యేక అభినందనలు

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్లకు సైతం మరింత మెరుగ్గా వైద్యం అందించాలి
- టిపా స్కానింగ్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి




**పెద్దపల్లి, సెప్టెంబర్ 02:(పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పెరిగిన ప్రసూతి సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ గైనకాలజిస్టులను, సంబంధిత వైద్యాధికారులను ఇతర సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ సేవలపై సంబంధిత వైద్యాధికారులతో రివ్యూ నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో పెరిగిన ప్రసవాల సంఖ్య స్ఫూర్తి ఇలాగే కొనసాగాలని, అవుట్ పేషెంట్ రోగులకు, ఇన్ పేషెంట్లకు వైద్యులు మరింత మెరుగ్గా సేవలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏఎన్సి రిజిస్ట్రేషన్ లను మరింత మెరుగ్గా అమలు చేయాలని, ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు మరింత వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలోని 5 లేబర్ రూమ్ లలో ఏసీ సౌకర్యాన్ని రెండు రోజులలో ఏర్పాటు చేయబోతున్నామని దీనిని సంబంధిత ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆగస్టు నెల 30కు పైగా ఆప్త సర్జరీలు జరిగాయని తెలుసుకున్న కలెక్టర్ ఆ వైద్యులను సైతం అభినందిస్తూ ప్రజలకు అందించే వైద్య సేవలు స్ఫూర్తి ఇదే విధంగా కొనసాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యాధికారులు, గైనకాలజిస్టులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగిపోయిన బస్సులను మడూరు మార్గం ద్వారా హైదరాబాద్‌కు నడిపిస్తున్న ఆర్టీసీ అధికారులు..




**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కొన్ని ప్రాంతాలలో రహదారులు కొట్టుకుపోగా ప్రతినిత్యం నడిచే టి జి ఎస్ ఆర్ టి సి బస్సులు ఎక్కడివి అక్కడ నిలిచిపోయాయి విషయం అందరికీ తెలిసిందే. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డిపో నుండి ఉప్పల్ ఎక్స్ రోడ్ వరకు నడిచే అనేక బస్సులలో వేల సంఖ్యలో ప్రయాణికులు ప్రతినిత్యం వెళ్లి వచ్చేవారు. ఒకరోజు పడిన భారీ వర్షానికి హైదరాబాద్ వెళ్లే వారికి అసౌకర్యాన్ని గురిచేసింది. అత్యవసర పరిస్థితులు హైదరాబాద్ వెళ్లేవారు ఆది ,సోమవారం రెండు రోజులు తొర్రూరు వయా హనుమకొండ ద్వారా హైదరాబాద్ కి వెళ్లారు. తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్సు డిపో అధికారులు సోమవారం నుండి కొన్ని బస్సులను దారి మళ్లింపు చేసి హైదరాబాద్ కు నడిపించడం జరుగుతుందని పేర్కొన్నారు. తొర్రూర్ నుండి తిరుమలగిరి వెళ్లే. రహదారిలో పెద్ద వంగర ప్రాంతంలో వంతెన కోసం నిర్మింపజేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోగా ఆదివారం వరకు రహదారి మరమ్మతులు చేయకపోవడంతో తొర్రూరు, నాంచారిమడూరు, ముత్తారం, వెలిశాల, తిరుమలగిరి ,మోత్కూరు ,ఉప్పల్ ఎక్స్ రోడ్ వరకు బస్సులను నడిపిస్తున్నామని తెలిపారు. ఇదే కాకుండా హనుమకొండ, ఖమ్మం, సూర్యాపేటకు వెళ్లాల్సిన బస్సులు యదాతంగా నడుస్తున్నాయని అన్నారు. భారీ వర్షాల కారణంగా రెండు ప్రధాన పట్టణాలకు బస్సులను పూర్తిగా రద్దు చేయడం జరిగిందన్నారు. తొర్రూరు నుండి నర్సంపేట వెళ్లే బస్సులను అమ్మాపురం వద్ద తెగిన రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించిన అనంతరం బస్సులు నడపడం జరుగుతుందని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి తొర్రూర్ నుండి బస్సులు లేకపోవడంతో అనేకమంది ప్రయాణికులు ఎటు వెళ్లలేక అవస్థలు ఎదుర్కొంటున్నారని వారిని దృష్టిలో ఉంచుకొని నేటి నుండి మహబూబాబాద్, కేసముద్రం, నెల్లికుదురు ద్వారా తొర్రూర్ కు బస్సులు నడిపించాలని ఆలోచన లో ఆర్టీసీ అధికారులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

# గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా పలు కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేత

**● మున్సిపల్ వైస్ చైర్మన్- మార్నేని వెంకన్న**





**మహబూబాబాద్, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పురపాలక సంఘం 24వ వార్డు లో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేనివెంకన్న, మార్నేని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా వార్డు పరిధిలోని చాలా కుటుంబాలు పనికి వెళ్లలేక నిత్యవసర సరుకులు లేక ఇబ్బంది పడుతుండడంతో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ప్రత్యేక చొరవతో ఈరోజు 65 నిరుపేద కుటుంబాలకు బియ్యం మరియు కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు పిట్టల గోపాల్ టిఆర్ఎస్ నాయకులు మార్నేని రఘు, వద్ది నాగయ్య, మంద అర్జున్, గుగ్రాల శీను, చిత్తలూరి సత్యనారాయణ, తుడుం నాగయ్య ,పిట్టల వేణు దొంతర బోయిన మురళి మంద మురళి పంజా సుమన్ పిన్ని పవన్ మంద కృష్ణ దుంప లక్ష్మం గారు వల్లపు మల్లయ్య ఆకుల సందీప్,కడారి అఖిల్ కాలనీలకు చెందిన కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 27 రోజుల నక్షత్ర దీక్ష మాల విరమణ సందర్భంగా స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**హుస్నాబాద్, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** భీమదేవరపల్లి మండలం భద్రకాళి సమేత కొత్తకొండ వీరభద్ర స్వామి వారి 27 రోజుల నక్షత్ర దీక్ష మాల విరమణ సందర్భంగా, స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి నక్షత్ర మాల విరమణ సందర్భంగా వీరభద్ర స్వామి దేవాలయం నుండి ఇరుముడి తో ఇతర మాలదార స్వాములతో కాలి నడకన స్వామి వారి నామస్మరణ చేస్తూ, సాహసోపేతంగా వర్షంలో చిరు జల్లుల మధ్య కొత్త కొండ గుట్ట పైకి ఎక్కి కుటుంబ సభ్యులతో కలిసి శివలింగాన్ని దర్శించుకొని, దక్ష యాగం తదనంతరం తపోవనర్థం వీరభద్రుడు ఆత్మలింగం రూపంలో వెలిసాడు అని శాస్త్ర ప్రవచనం, అందుకే భక్తులు సంవత్సరంలో ఒక్కరోజు పొలాల అమావాస్య సందర్భంగా కొండ పై గల ఆత్మలింగానికి కాలి నడకన వెళ్లి పాడి, పంటలు సమృద్ధిగా కలగాలి అని, కాకతీయుల కాలం నుండి ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితి,ప్రత్యేక పూజల అనంతరం 27 రోజుల నక్షత్ర మాల విరమణ చేయడం జరిగింది "పొన్నం ప్రభాకర్"ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి మహా నేతకు ఘన నివాళి: బీమిడి జైపాల్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 15 వ వర్ధంతి సందర్భంగా తూంకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరై డాక్టర్ వైయస్ఆర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా భీమిడి జైపాల్ రెడ్డి, 4 వ వార్డ్ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతు మాట తప్పని,మడమ తిప్పని,ఓటమెరుగని మహానేత డాక్టర్ వైయస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు,రైతులకు ఉచిత విద్యుత్,రైతులకు విద్యుత్ బకాయిలు మాఫీ,రైతులకు రుణాలు మాఫీ,రైతాంగానికి సరైన సమయంలో సబ్సిడీ పైన విత్తనాలు అందివ్వడం,మహిళలకు పావుల వడ్డీకి రుణాలు,వృద్ధులకు వితంతులకు అర్హులైన వారందరికీ ప్రతి నెల 200 వందల పింఛన్,వికలాంగులకు 500 వందల పింఛన్,అభయ హస్తం కింద 60 సంవత్సరాల మహిళలకు పింఛన్లు అందించినారు,రెండు రూపాయలకే కిలో బియ్యం,జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులు చేపట్టి లక్షలాది ఎకరాలకు రైతాంగానికి సాగునీరు అందించినారు,108 అత్యవసర అంబులెన్స్‌లు ఏర్పాటు చేసి వందలాదిమంది నిరుపేదల ప్రాణాలు కాపాడినారు,104 అంబులెన్స్లు ఏర్పాటు చేసి ప్రతి నెల రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో నిరుపేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేయించినారు,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి నిరుపేదలు పెద్ద పెద్ద ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే విధంగా చేసినారు,ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద లక్షలాదిమంది నిరుపేదలకు కోట్లాది రూపాయలు అందించారు,రాష్ట్రంలో అవసరం ఉన్న చోట ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్,డిగ్రీ,పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేసినారు,ప్రతి విద్యార్థి గొప్ప చదువులు చదివి కలెక్టర్లు,డాక్టర్లు,ఇంజనీర్లు,ఇంకా తదితర రంగాలలో రాణించాలని ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టినారు,ఇందిరమ్మ ఇండ్ల పథకంతో రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ ఇండ్లు కట్టించినారు, రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు అందించినారు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి అదేవిధంగా ఇంగ్లీష్ మీడియాని కూడా ప్రారంభించి దానితోపాటు స్కూల్ డ్రెస్సులు ఇవ్వడం మధ్యాహ్నం భోజనాన్ని కూడా విద్యార్థులకు అందించే పథకాన్ని ప్రవేశపెట్టినారు,మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించినారు,మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించినారు,నిరుద్యోగ యువతకు లక్షలాదిమందికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించినారు,ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలకు కార్పొరేషన్ లోన్లు అందించినగొప్ప నేత అని అన్నారు.



# హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్





**హుజూరాబాద్, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణంలో ఎండీ ముజాహిద్ హుస్సేన్ భవనంలో సోమవారం రోజు సాయంత్రం కరీంనగర్ పట్టణానికి చెందిన ఏ వన్ సివిల్ కాంట్రాక్టర్ మహమ్మద్ కామాలుద్దీన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఎన్నికైన సందర్భంగా మహమ్మద్ కమాలుద్దీన్ ఈరోజు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు శాలువా, పూలదండలతో సన్మానం చేసి స్వీట్ తినిపించి మహమ్మద్ కమాలుద్దీన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఈద్గాలకు మసీదులకు కబ్రిస్తాన్లకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉన్నాచో నా దృష్టికి తీసుకుని వచ్చినచో ఆ సమస్యల పరిష్కారం కొరకు అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు కలిసి ఆ యొక్క సమస్యలను తీసుకొని వెళ్తానని ఈ సందర్భంగా హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా ఖబర్స్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కమాలుద్దీన్ కు హామీ ఇచ్చారు.

# ఎంజిఎం ఆసుపత్రిని సందర్శించిన ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి వరంగల్ లోని ప్రభుత్వ మహాత్మా గాంధీ మెమోరియల్ ఆసుపత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా ఔట్ పేషెంట్, ఇన్ పేషంట్, తదితర విభాగాలను పరిశీలించిన అనంతరం ఆయన వంట గదిని పరిశీలించి, ప్రతిరోజు ఎంతమందికి భోజనం తయారీ, రోగులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఆహారం గురించి డైటీషియన్ అడిగి తెలుసుకున్నారు.ఎంజీఎం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యం, నిర్వహిస్తున్న శస్త్ర చికిత్సల గురించి సీఎం స్పెషల్ పర్సనల్ సెక్రెటరీ అడగగా, జనరల్, ఈఎన్టీ , ప్లాస్టిక్ సర్జరీలు, పాలిగ్రామ్, నీ, హిప్ రీప్లేస్మెంట్, యాంజియోగ్రామ్, పిటిసి, యూరాలజీ, కిడ్నీ కు సంబంధించిన క్షేత్ర చికిత్సలు చేయడం జరుగుతున్నదని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళి వివరించారు.ఆసుపత్రిలో రాత్రివేళ నైట్ డ్యూటీ చేసే మహిళా డాక్టర్లకు కల్పించిన వసతి గదులను ఆయన పరిశీలించి, వారి రక్షణ కొరకు మహిళా సెక్యూరిటీ గార్డులతోపాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవలే ఆసుపత్రికి ఇరువైపులా మొత్తం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.శిథిలావస్థలో ఉన్న స్కూల్ ఆఫ్ నర్సింగ్ భవనాన్ని అజిత్ రెడ్డి పరిశీలించి నర్సింగ్ విద్యార్థులకు కల్పించిన వసతి గురించి కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ విద్యార్థులకు నగరంలోని గృహ నిర్మాణ శాఖ వారి రామ్ కి అపార్ట్మెంట్స్ లో వసతి కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓలు మురళి, శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పొలాల అమావాస్య విశిష్టత

**- ఆదివాసీ గిరిజనులకు మహోన్నత పండుగ రోజు**

**కాసిపేట మండల ప్రతినిధి ,సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోల అంటే బాగా తిని విశ్రాంతి తీసుకునే సమయాన్ని ఒక వృషభం అని అర్థం. వృషభాన్ని ఆరాధించే రోజు ఇది. శ్రావణమాసంలో చివరి రోజు అయిన పొలాల అమావాస్య తమ పంట పొలాల్లో పనిచేసే పశువులకు విశ్రాంతి తీసుకునే దినం. పూర్వకాలంలో శిలాజుడు అనే ఒకతను పొలం దున్నే సమయంలో వృషభం రూపంలో అతను ఆవిర్భవించిన రోజు అని దేవుడు కరుణించి ఏమి వరం కావాలని కోరుకోమని వృషబున్ని( పశువులు) అడిగితే ఈరోజు నాకు విశ్రాంతి ఇస్తూ పూజింప చేయబడాలని వరం కోరుకున్నట్లు పూర్వకాలపు గిరిజనులు చెప్తున్నారు. ఒకానొక సమయంలో శివుడు బయటికి ప్రాంతాలకు వెళ్ళినప్పుడు పార్వతీదేవికి కాపలాగా నందీశ్వరుడు గుమ్మానికి ఎదురుగా నిలుస్తాడు శ్రావణ కృష్ణ అమావాస్య రోజు నందీశ్వరులను పూజించే రోజు అని వ్యవసాయం చేసే రైతులకు పొలం పనులు అన్ని పూర్తిగా చేసుకొని పొలాల అమావాస్య రోజు వారి కాడెద్దులను పూజించే ఆచారాన్ని పూర్వకాలం నుండి వస్తుందని మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన అచ్యుతరావు గూడెంలో సిడెం రాందాస్ విషయాలను వెల్లడించారు. పొలాల అమావాస్య రోజున ఆదివాసి గిరిజాలందరూ వారికున్న పశువులను మంచిగా ముస్తాబు చేసి వాటికి కావలసిన వస్తువులన్నిటిని ధరింప చేస్తారని వాటికి ఇష్టమైన వంటకాలు చేసి ఆరిగింపు చేసి వారికి అందజేయడం జరుగుతుందని తెలిపాడు. ఈ రోజున గిరిజనులకు ముఖ్యమైన పండుగని గిరిజలంతా ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తూ నచ్చిన వంటకాలు చేసుకొని తినడం జరుగుతుందని అన్నారు కాసిపేట మండలంలోని. దేవాపూర్, గట్రాపల్లి ,సాలె గూడెం, సోనాపూర్ పలు గ్రామాల గిరిజన ఆదివాసీలు తమ పశువులతో గ్రామాలలో ఊరేగిస్తారని గిరిజన ఆరాధ్య దేవతలను పూజిస్తారని అన్నారు.



# ఆనంద్ భయ్య ఒక జర్నలిస్టు ఏ కాదు... అందరి వాడు దేశంలోనే ఒకే ఒక్కడు...



**కరీంనగర్ సెప్టెంబర్ 02 (పిసి డబ్ల్యూ న్యూస్):** ఆనంద్ అన్న... తెలంగాణలో పుట్టడం ఒక మంచి గర్వ కారణంగా భావిస్తున్నాం.నేను ఉద్యమ పోరాట వీరుడు....ప్రముఖ జర్నలిస్టు... సామాజిక సేవ నాయకుడు..... పార్టీ నాయకుడు. కుల సంఘాలకు అధ్యక్షుడు..ఉద్యమాలు నేర్పిన మహావీరుడు పోరాట యోధుడు.అందరినీ కలుపుకపోయే గుణం ... ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మంచి దిట్ట. ఆయనకు సాటి లేరు ఆయనకు పోటి రారు..పెద్దవాళ్ళను గౌరవించి తత్వం అందరితో మంచి స్వభావం కలిగిన వ్యక్తి.. ఆధ్యాత్మిక గురువు.. అయ్యప్ప కన్య స్వాముల పూజ చేసే మహా గురువు.ఇంతకంటే గొప్ప వరం ఇంకొకటి ఉంది.తొలి పూజ నీకేలా విఘ్నేశ్వర అనే పాట పాడితే.తెలంగాణలో ప్రపంచ రికార్డు స్థాయిలో కూడా తెలుగు తెలంగాణ ప్రజలు. లక్షలాదిమంది ఆగర అభిమానులు పొందారు బెస్ట్ గురువుగా.. సంవత్సరం సంవత్సరానికి ఒక కొత్త పాట పాడు.. ఉంటారు ఆనంద్ అన్న. నీకు ఆయన గురించి ఇంకా చాలా ఉన్నాయి చెప్తే వొడవని కార్యక్రమాలు. ఎందుకంటే చాలా పెద్దవాళ్లు కవులు కళాకారులు మేధావులు రచయితలు పాటల.. పుస్తకాన్ని.తెలంగాణ జి ఎస్ ఆనంద్ అన్న. చేతుల మీదుగా ఆవిష్కరించి ఆయనకు సన్మానం చేసినందుకు ఇవన్నీ చెప్పాను. జి ఎస్ ఆనందన్న ఫాలోవర్స్ కరీంనగర్ హైదరాబాద్ ఢిల్లీ,..

# లోతట్టు, ముంపు ప్రాంతాల్లో పర్యటించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**- ముంపు ప్రాంతవాసులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు - బాధితులను స్వయంగా కలిసి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు - కృతజ్ఞతలు తెలిపిన ముంపు ప్రాంత బాధితులు**

**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్, సాయిగణేష్ కాలనీ లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు, బురదచేరి అస్తవ్యస్తంగా ఉన్న కాలనీలను చూసి చలించిపోయి వెంటనే సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముంపుకు గురైన ఇళ్లను పరిశీలించి బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి శాశ్వత పరిష్కారం ఆలోచించి పనులు పూర్తి చేపిస్తానని హామీ ఇచ్చిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనంతరం కాలనీలలో కబ్జాకు పాల్పడ్డ వారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కబ్జాలకు గురైన నాళాలను వెంటనే కూల్చివేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీ కె ఆర్ నాగరాజు అధికారులను ఆదేశించారు. అనంతరం నిన్నటి నుంచి కురుస్తున్న అకార అకాల వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి నివాసం కల్పించి భోజన ఏర్పాట్లు చేసిన 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పోలీస్ అధికారులకు వారి సిబ్బందికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 14 డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఎస్ఆర్ నగర్ సాయి గణేష్ కాలనీలా ప్రజానీకంతో పాటు మున్సిపల్ అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





